# జేగంట భాగవతులు

చాలా పూర్వకాలము నుంచి ఆంధ్ర దేశంలో సంచారం చేస్తూ ఉండే భాగవతులు వీరు. నా చిన్నప్పుడు అమ్మమ్మగారి ఊరు చల్లపల్లిలో - "శివయ్య" గారు అని ఒకాయన ఒక చేతిలో పెద్ద జేగంట, రెండో చేతిలో రామలక్ష్మణ విగ్రహాలతో కూడిన ఒక దీపపు స్థంభాన్ని పట్టుకుని, చంకలో నెమలి పింఛం, కాళ్లకు గజ్జెలు కట్టి నృత్యం చేస్తూ " ఎందుకయ్యా ఉంచినావు బందిఖానాలో రామయ్య తండ్రీ" అని ఒక రామదాసు కీర్తన పాడుతూ , ఒక చేతిలో జేగంట వాయిస్తూ - ఒకో సారి పొద్దున్నే, ఒకో సారి సాయంత్రం పూట ఇంటింటి ముందు ఆ చేతిలో ఉన్న స్థంభాన్ని ఉంచి, ఆ స్థంభం చుట్టూ తిరుగుతూ పాట పాడుతూ ఉండేవాడు.

అమ్మమ్మ కమలమ్మ గారు ఒక సోలెడు బియ్యం ఇచ్చేవారు ఆయనకి రెండు రోజులకి ఒక సారి. మిగిలిన రోజుల్లో ఇంట్లో ఉన్న కొబ్బరి చిప్పలో, అరటి పళ్ళో ఇచ్చేవారు..

ఈ కళ ఇప్పుడు కనుమరుగు అయిపోయింది అనుకుంటా...ఇప్పుడు ఎవరూ జేగంట భాగవతుల పని చెయ్యట్లేదు అనుకోండి నాకు తెలిసి... మీ ఊర్లో ఇంకా ఎవరు అన్నా ఇంకా ఈ కళని ఆదరిస్తూ ఉంటే నాకు తెలియచెయ్యండి... వారి వివరాలు ఇక్కడ ప్రచురిస్తాను

అదండీ నాకు తెలిసిన "జేగంట భాగవతుల" వారి కథ. ఈ కళకి సంబంధించి ఇంకా విశేషాలు మీకు ఏవన్నా తెలిస్తే పంపించమని విన్నపము.

Keywords: jEganTa bhAgavatulu, veedhi kaLalu, challapalli, deepapu sthambham, deepapu stambham, rama lakshamaNulu



Vamsi M Maganti www.maganti.org contact@maganti.org

PDF created with pdfFactory trial version www.pdffactory.com